బీకాంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం?

బీకాం చదివాను. యూపీఎస్‌సీ పరీక్షలకు మూడేళ్లు ప్రయత్నించి వదిలేశాను. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేయాలనుంది. ఏ కోర్సులు చదివితే మంచిది?

- వంశీకృష్ణ



■ సాఫ్ట్‌వేర్ రంగంలోకి ప్రవేశించేముందు మీరు కంప్యూటర్ రంగానికి సంబంధించిన ప్రాథమిక అంశాలైన ఆపరేటింగ్ సిస్టమ్, కంప్యూటర్ ఆర్కిటెక్చర్, డేటా స్ట్రక్చర్స్, డేటా బేస్ మేనేజ్‌మెంట్, కోడింగ్‌లతో పాటు ఎంఎస్ ఆఫీస్‌పై పట్టు సాధించాలి. బీకాం చదివినవారు సాఫ్ట్‌వేర్ రంగంలోకి ప్రవేశించాలంటే చాలా రకాల కోర్సులు చదివే అవకాశం ఉంది. వాటిలో ముఖ్యంగా- బిజినెస్ అనలిటిక్స్, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, ఎస్‌క్యూఎల్ డీబీఏ, సిక్స్ సిగ్మా, డిజిటల్ మార్కెటింగ్, వెబ్ డిజైనింగ్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, గ్రాఫిక్ డిజైన్, హార్డ్‌వేర్ అండ్ నెట్ వర్కింగ్, వీఎఫ్‌ఎక్స్ అండ్ యానిమేషన్, ఐఓఎస్ డెవలప్‌మెంట్, ఎస్ఏపీ, ఈఆర్‌పీ లాంటి వాటికి ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీటితో పాటు వివిధ ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ కూడా నేర్చుకొని ఉద్యోగ ప్రయత్నాలు చేయవచ్చు. పైన పేర్కొన్నవాటిల్లో నచ్చిన కోర్సు ఎంచుకని, కనీసం ఒక సంవత్సరం పాటు కృషి చేస్తే మీకు మంచి భవిష్యత్తు ఉంటుంది.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

కోచింగ్‌లో అనుభవం ఉందా?

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) అసిస్టెంట్ కోచ్, కోచ్, సీనియర్ కోచ్, హైపెర్ఫార్మెన్స్ కోచ్.. మొదలైన 214 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతుంది. కాంట్రాక్ట్, డిప్యుటేషన్ ప్రాతిపదికన వీటిని భర్తీ చేయనున్నారు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

అన్ని పోస్టులకూ కాంట్రాక్ట్ వ్యవధి ఏడాది ఉంటుంది. పని తీరును ఏటా సమీక్షిస్తారు. సంతృప్తికరమైన పనితీరును ప్రదర్శించిన అభ్యర్థుల కాంట్రాక్టును 8 ఏళ్లపాటు పొడిగించే అవకాశం ఉంది. కాంట్రాక్టు ప్రాతిపదికన ఎంపికచేసిన అసిస్టెంట్ కోచ్‌లకు కన్సాలిడేటెడ్ పే కింద.. నెలకు రూ.50,300, కోచ్‌లకు నెలకు రూ.1,05,000, సీనియర్ కోచ్‌లకు నెలకు రూ.1,25,000, హై-పెర్ఫార్మెన్స్ కోచ్‌లకు నెలకు రూ.2,20,000 వేతనం చెల్లిస్తారు.

1. అసిస్టెంట్ కోచ్: 117 ఖాళీలు. సాయ్ లేదా గుర్తింపు పొందిన దేశ/ విదేశీ యూనివర్సిటీల నుంచి కోచింగ్ డిప్లొమా/ తత్సమాన అర్హత ఉండాలి. లేదా ఒలింపిక్స్/ పారా ఒలింపిక్స్/ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలి. లేదా ద్రోణాచార్య అవార్డు పొందివుండాలి. ఈ పోస్టులకు ఉద్యోగానుభవం అవసరం లేదు.

2. కోచ్/ సీనియర్ కోచ్: 88 ఖాళీలు. కోచింగ్ డిప్లొమా/ తత్సమాన అర్హత ఉండాలి. లేదా ఒలింపిక్స్/ పారా ఒలింపిక్స్/ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పతకం పొందాలి. లేదా ఒలింపిక్స్‌లో రెండుసార్లు పాల్గొనివుండాలి. లేదా ఒలింపిక్స్/ పారా ఒలింపిక్స్/ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనాలి. లేదా ద్రోణాచార్య అవార్డు పొందాలి.
- కోచ్ పోస్టులకు 5 ఏళ్ల అనుభవం ఉండాలి. లేదా ఒలింపిక్స్/ పారాఒలింపిక్స్/ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు 2 ఏళ్లపాటు శిక్షణనిచ్చిన అనుభవం ఉండాలి.
- సీనియర్ కోచ్‌లకు 7 ఏళ్ల అనుభవం ఉండాలి.

3. హైపెర్ఫార్మెన్స్ కోచ్: 9 ఖాళీలు. కోచింగ్‌లో డిప్లొమా/ తత్సమాన అర్హత ఉండాలి. లేదా ఒలింపిక్స్/ పారా ఒలింపిక్స్/ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించాలి. లేదా ఒలింపిక్స్‌లో రెండుసార్లు పాల్గొనాలి. లేదా ద్రోణాచార్య అవార్డు పొందాలి.
- 15 ఏళ్ల అనుభవం ఉండాలి.

దరఖాస్తు చేయడానికి చివరి తేదీ అయిన 30.01.2024 నాటికి.. అసిస్టెంట్ కోచ్‌కు 40 ఏళ్లు, కోచ్‌కు 45 ఏళ్లు, సీనియర్ కోచ్‌కు 50 ఏళ్లు, హైపెర్ఫార్మెన్స్ కోచ్‌కు 60 ఏళ్లు మించకూడదు. ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ/ ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనలమేరకు రిజర్వేషన్లు, గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

దేశంలో ఎక్కడైనా: ఎంపికైన అభ్యర్థులను న్యూదిల్లీలోని రిజిస్టర్ ఆఫీస్‌లోగానీ లేదా దేశవ్యాప్తంగా ఉన్న సాయ్ సెంటర్లలోగానీ నియమిస్తారు. కాబట్టి దేశంలో ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. సాయ్ ప్రాంతీయ కార్యాలయాల్లో ఇప్పటికే పనిచేస్తున్న అభ్యర్థులు 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' తప్పనిసరిగా సమర్పించాలి. లేనట్లయితే ప్రాథమిక దశలోనే వారి దరఖాస్తును తిరస్కరిస్తారు.

దరఖాస్తుకు చివరి తేదీ: 30.01.2024
వెబ్‌సైట్: https://sportsauthorityofindia.nic.in/saijobs/

మేటి భవిష్యత్తును అందించే సబ్జెక్టుల్లో భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) ముఖ్యమైంది. శాస్త్ర సాంకేతిక రంగాలన్నింటితోనూ ఇది ముడిపడి ఉండడమే దీనికి కారణం. ఈ సబ్జెక్టుకున్న ప్రాధాన్యంతో జాతీయ స్థాయిలో ఎంతో పేరున్న సంస్థలు ఇందులో కోర్సులు అందిస్తున్నాయి. వాటిలో ప్రవేశానికి ఉమ్మడిగా పరీక్ష నిర్వహిస్తున్నాయి. ఫిజిక్స్‌లో ఆసక్తి ఉండి, రాణించాలనుకునేవారికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఆధ్వర్యంలో నడుస్తోన్న సంస్థలు స్వాగతం పలుకుతున్నాయి. జాయింట్ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్ (జెస్ట్)తో అవకాశం కల్పిస్తున్నాయి. ఇందులో ప్రతిభతో మెరిసినవాళ్లు పీజీ, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ, పీహెచ్‌డీ కోర్సుల్లో చేరిపోవచ్చు. అలాగే ప్రతినెలా స్టైపెండ్‌నూ అందుకోవచ్చు. అధునాతన ల్యాబ్ సౌకర్యాలు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది ఈ సంస్థల ప్రత్యేకత. ఇటీవల వెలువడిన జెస్ట్-2024 ప్రకటన వివరాలు చూద్దాం.

పేరున్న సంస్థల్లో ఫిజిక్స్ కోర్సులు

నెల నుంచి నింగిలోకి దూసుకుపోవడం... అంతరిక్షంలో విహరించడం... ఇలా అన్నింటికీ మూలం భౌతికశాస్త్ర సిద్ధాంతాలే. దేశ సాంకేతిక ప్రగతికి ఫిజికల్ సైన్సే ప్రధాన ప్రమాణం. ఇందుకోసం కేంద్రం ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డీఏఈ) ఏర్పాటుచేశారు. దీని పరిధిలో దేశవ్యాప్తంగా పలు సంస్థలున్నాయి. విద్యార్థులను పరిశోధన దిశగా ప్రోత్సహించడానికి వీటిని నెలకొల్పారు. ఇవన్నీ జెస్ట్‌తో ఫిజిక్స్, అనుబంధ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తున్నాయి. చదువుతోపాటు ప్రతినెలా స్టైపెండ్‌నూ అందిస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ పీహెచ్‌డీలో చేరినవారికి నెలకు రూ.12,000 చొప్పున రెండేళ్లు స్టైపెండ్ అందుతుంది. అనంతరం జేఆర్‌ఎఫ్‌లో భాగంగా నెలకు రూ.37,000 చెల్లిస్తారు. ఎస్‌ఆర్‌ఎఫ్‌లో రూ.42,000 చొప్పున చెల్లిస్తారు. నేరుగా పీహెచ్‌డీ కోర్సుల్లో చేరినవాళ్లు మొదటి రెండేళ్లు రూ.37,000 తర్వాత రెండేళ్లు రూ.42,000 పొందవచ్చు. వీటితోపాటు ఉచితంగా వసతి కల్పిస్తారు లేదా స్టైపెండ్‌లో 30 శాతం హెచ్ఆర్ఏ అందిస్తారు.

ఇవీ కోర్సులు

ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, అట్మాస్ఫిరిక్ ఫిజిక్స్, స్పేస్ అండ్ అట్మాస్ఫిరిక్ సైన్సెస్, బయో ఫిజిక్స్, కాంప్లెక్స్ సిస్టమ్స్ అండ్ నెట్‌వర్క్స్, కండెన్స్‌డ్ మ్యాటర్ ఫిజిక్స్, క్వాంటమ్ ఫిజిక్స్ అండ్ క్వాంటమ్ ఇన్ఫర్మేషన్, న్యూక్లియర్ అండ్ రేడియేషన్ ఫిజిక్స్, ఆప్టిక్స్ అండ్ అటామిక్ ఫిజిక్స్, హై ఎనర్జీ ఫిజిక్స్, బయో ఫిజిక్స్, ఇలా పలు ఫిజిక్స్ స్పెషలైజేషన్లతో సంస్థలు వీటిని అందిస్తున్నాయి.

ఏయే అర్హతలు?

ఫిజిక్స్ పీహెచ్‌డీ కోర్సులకు: ఎమ్మెస్సీలో ఫిజిక్స్ చదివుండాలి. లేదా ఫిజిక్స్ సంబంధిత విభాగాల్లో ఏదైనా పీజీ, ఎంటెక్ చదివినవాళ్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కొన్ని సంస్థలు బీఈ/ బీటెక్ వారికీ అవకాశం కల్పిస్తున్నాయి.

ఎమ్మెస్సీ, ఇంటిగ్రేటెడ్– ఎమ్మెస్సీ/ఎంటెక్ పీహెచ్‌డీ: బీఎస్సీ ఫిజిక్స్‌తో ఈ కోర్సుల్లో చేరవచ్చు. కొన్ని సంస్థల్లోకి డిగ్రీలో మ్యాథ్స్, ఇంజినీరింగ్ కోర్సులు చదివినవాళ్లకూ అవకాశం ఉంది.

థియరిటికల్ కంప్యూటర్ సైన్స్: కంప్యూటర్ సైన్స్‌లో ఎమ్మెస్సీ, ఎంటెక్ లేదా ఎంసీఏ చదివుండాలి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్‌లో ఈ కోర్సు అందుబాటులో ఉంది.

అన్ని కోర్సులకూ చివరి ఏడాది కోర్సులు చదువుతున్న విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. సంస్థలవారీ అర్హతల్లో స్వల్ప మార్పులు ఉంటాయి.

ప్రశ్నపత్రం

వంద మార్కులకు నిర్వహిస్తారు. వ్యవధి 3 గంటలు. మూడు విభాగాల నుంచి 50 ప్రశ్నలు అడుగుతారు. ఒక విభాగంలో 15 ప్రశ్నలు వస్తాయి. ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు. తప్పు జవాబు గుర్తిస్తే ఒక మార్కు తగ్గిస్తారు. మరో విభాగంలో 10 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు. రుణాత్మక మార్కులు లేవు. ఇంకో విభాగం నుంచి 25 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. తప్పు సమాధానికి మార్కులో మూడోవంతు చొప్పున తగ్గిస్తారు. ఫిజిక్స్ లేదా థియరిటికల్ కంప్యూటర్ సైన్స్ రెండింటిలో ఏదో ఒక పేపరే రాయడానికి అవకాశం ఉంది. పీహెచ్‌డీ, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీలకు ఒకటే ప్రశ్నపత్రం.

ఫిజిక్స్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నవారికి మ్యాథమెటికల్ మెథడ్స్, క్లాసికల్ మెకానిక్స్, ఎలక్ట్రో మ్యాగ్నటిజం అండ్ ఆప్టిక్స్, క్వాంటమ్ మెకానిక్స్, థర్మోడైనమిక్స్ అండ్ స్టాటిస్టికల్ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ పాఠ్యాంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

సన్నద్ధత

- సిలబస్‌లో పేర్కొన్న అధ్యాయాలు, అందులోని అంశాలను శ్రద్ధగా గమనించాలి. పాఠ్యపుస్తకాలు మొత్తం కాకుండా సిలబస్ ప్రకారం చదువుకోవాలి.
- జెస్ట్ ప్రశ్నపత్రం డిగ్రీ ఫిజిక్స్ సిలబస్‌కు అనుగుణంగా ఉంటుంది. కాబట్టి అభ్యర్థులు సిలబస్‌లోని అంశాలకు సంబంధించి మూడేళ్ల డిగ్రీ భౌతికశాస్త్రం పుస్తకాలను బాగా అధ్యయనం చేయాలి. సిలబస్‌లో పేర్కొన్న మ్యాథమెటికల్ మెథడ్స్ కోసం ఇంటర్ మాథ్స్ అంశాలు సాధన చేయాలి.
- ప్రాథమికాంశాలపై పట్టు కోసం ముందు ఇంటర్ ఫిజిక్స్ పాఠ్యపుస్తకాలు చదవాలి. వీటిని పూర్తిచేసిన తర్వాతే డిగ్రీ పుస్తకాలపై దృష్టి సారించాలి.
- ఐఐటీలు నిర్వహించే జామ్, సీయూఈటీ పీజీ, పలు సెంట్రల్ యూనివర్సిటీలు ఎమ్మెస్సీ ఫిజిక్స్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన గత ప్రశ్నపత్రాలను సాధన చేయడమూ మంచిదే.
- ఎన్‌టీఏ నిర్వహిస్తోన్న సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ ఫిజిక్స్ పాత ప్రశ్నపత్రాలూ ఉపయోగపడతాయి.
- మాదిరి ప్రశ్నలను జెస్ట్ వెబ్‌సైట్‌లో ఉంచారు. వాటిని పరిశీలించడం ద్వారా పరీక్ష స్థాయి, ప్రశ్నల సరళిపై అవగాహన వస్తుంది. సన్నద్ధతను వాటికి తగ్గట్టుగా మలచుకోవాలి.
- ఎక్కువ ప్రశ్నలు... సూత్రాలు, గణితంతో ముడిపడి ఉంటాయి. వీటికి వేగంగా సమాధానం రాబట్టడానికి ముందస్తు సాధనే కీలకం.
- రుణాత్మక మార్కులు ఉన్నందున తెలియని ప్రశ్నలను వదిలేయాలి. అలాగే జవాబు పొందడానికి ఎక్కువ సమయం తీసుకునే ప్రశ్నలను చివరిలో సమయం మిగిలితేనే ప్రయత్నించాలి.
- ప్రాథమికాంశాలపై పట్టు తెలుసుకునేలా ప్రశ్నలు రూపొందిస్తారు. అలాగే భావనలు, సూత్రాల అనువర్తనకూ ప్రాధాన్యం ఉంది. వీటిపై దృష్టి సారించాలి. సూత్రాలు, భావనలను సమస్యల సాధనలో ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకోవాలి.
- పరీక్షకు ముందు వీలైనన్ని మాదిరి ప్రశ్నపత్రాలు సాధన చేయాలి.
- జెస్ట్ సన్నద్ధత ఐఐటీ-జామ్, సీయూఈటీ(పీజీ).. ఎమ్మెస్సీ ఫిజిక్స్, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ పీహెచ్‌డీ ఫిజిక్స్ కోర్సుల్లో చేరడానికి ఉపయోగపడుతుంది.

కోర్సులు అందించే విద్యాసంస్థలు

- ఆర్యభట్ట రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్, నైనిటాల్
- బోస్ ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
- హోమీ బాబా నేషనల్ ఇన్‌స్టిట్యూట్, ముంబయి
- హరీష్ చంద్ర రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, అలహాబాద్
- ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ థియరిటికల్ సైన్సెస్ (ఐసీటీఎస్-టీఐఎఫ్ఆర్), బెంగళూరు
- ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రిసెర్చ్, కల్పక్కం
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐఐఏ), బెంగళూరు
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), బెంగళూరు
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్)- భోపాల్, బరంపూర్, కోల్‌కతా, మొహాలీ, పుణె, తిరువనంతపురం, తిరుపతి.
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్టీ), తిరువనంతపురం
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్ (ఐఎంఎస్సీ), చెన్నై
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ (ఐఓపీ), భువనేశ్వర్
- ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్లాస్మా రిసెర్చ్ (ఐపీఆర్), గాంధీనగర్
- ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయూసీఏఏ), పుణె
- జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రిసెర్చ్ (జేఎన్‌సీఏఎస్ఆర్), బెంగళూరు
- నేషనల్ బ్రెయిన్ రిసెర్చ్ సెంటర్ (ఎన్‌బీఆర్‌సీ), మానేసర్
- నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సీఆర్ఏ-టీఐఎఫ్ఆర్) పుణె
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఎన్ఐఎస్ఈఆర్), భువనేశ్వర్
- ఫిజికల్ రిసెర్చ్ లేబొరేటరీ (పీఆర్ఎల్), అహ్మదాబాద్
- రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (ఆర్ఆర్‌సీఏటీ), ఇందౌర్
- రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్ఆర్ఐ), బెంగళూరు
- సహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ (ఎస్ఐఎన్‌పీ), కోల్‌కతా
- సత్యేంద్రనాథ్ బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్ (ఎస్ఎన్‌బీఎన్‌సీబీఎస్), కోల్‌కతా
- టీఐఎఫ్ఆర్ సెంటర్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్సెస్ (టీఐఎఫ్ఆర్- టీసీఐఎస్), హైదరాబాద్
- టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ (టీఐఎఫ్ఆర్), ముంబయి
- కన్సార్టియమ్ ఫర్ సైంటిఫిక్ రిసెర్చ్ (యూజీసీ డీఏఈ- సీఎస్ఆర్), ఇందౌర్
- వేరియబుల్ ఎనర్జీ సైక్లోట్రాన్ సెంటర్ (వీఈసీసీ), కోల్‌కతా

ముఖ్య వివరాలు

ఆన్‌లైన్ దరఖాస్తులు: జనవరి 24 వరకు స్వీకరిస్తారు.
దరఖాస్తు ఫీజు: మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.400. మిగిలిన అందరికీ రూ.800.
పరీక్ష తేదీ: మార్చి 3
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం.
వెబ్‌సైట్: https://www.jest.org.in/

కోల్ ఫీల్డ్స్‌లో కొలువులు

నార్తర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎన్‌సీఎల్) 150 ట్రైనీ సూపర్‌వైజరీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఎంపికైన అభ్యర్థులను మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌ల్లోని ఎన్‌సీఎల్‌కు చెందిన గనులు/ యూనిట్లలో నియమిస్తారు. రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

కంప్యూటర్ ఆధారిత రాత పరీక్షలో సాధించిన మార్కులు, ధ్రువ పత్రాల పరిశీలనతో అభ్యర్థులను ఉద్యోగానికి తీసుకుంటారు. పోస్టుల ప్రకారం పరీక్షను వేర్వేరుగా నిర్వహిస్తారు.

1. అసిస్టెంట్ ఫోర్‌మ్యాన్ (ఈ అండ్ టీ) ట్రైనీ– గ్రేడ్–సి: 9 ఖాళీలు. మూడేళ్ల మెట్రిక్యులేషన్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పాసవ్వాలి.

2. అసిస్టెంట్ ఫోర్‌మ్యాన్ (మెకానికల్) ట్రైనీ – గ్రేడ్–సి: 59 ఖాళీలు. మెట్రిక్యులేషన్, మూడేళ్ల మెకానికల్ ఇంజినీరింగ్ డిప్లొమా పూర్తిచేయాలి.

3. అసిస్టెంట్ ఫోర్‌మ్యాన్ (ఎలక్ట్రికల్) ట్రైనీ – గ్రేడ్–సి: 82. మెట్రిక్యులేషన్, మూడేళ్ల ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిప్లొమా పాసవ్వాలి.

- డిగ్రీ/ పీజీ /డిప్లొమాలను దూరవిద్య/ పార్ట్ టైమ్ ద్వారా పూర్తిచేసినవారు దరఖాస్తు చేయడానికి అనర్హులు.

అభ్యర్థుల వయసు 18 నుంచి 30 సంవత్సరాలు ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీలకు 10-15 ఏళ్ల సడలింపు ఉంటుంది. అన్‌రిజర్వ్‌డ్, ఓబీసీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.1180 (ఫీజు 1000 + 180 జీఎస్టీ). ఎస్సీ/ ఎస్టీ/ ఈఎస్ఎం/ పీడబ్ల్యూబీడీ/ డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులకు ఫీజు లేదు.

- రాత పరీక్ష ప్రశ్నపత్రం 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి 90 నిమిషాలు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఉంటాయి.
- సెక్షన్-ఎ టెక్నికల్ పరిజ్ఞానానికి సంబంధించిన 70 ప్రశ్నలుంటాయి.
- సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్, రీజనింగ్, వెర్బల్ అండ్ మెంటల్ ఎబిలిటీ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లకు సంబంధించిన 30 ప్రశ్నలు ఉంటాయి.
- ప్రతి ప్రశ్నకూ 1 మార్కు ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ లేదు.
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటుంది.
- అన్‌రిజర్వ్‌డ్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు కంప్యూటర్ ఆధారిత రాత పరీక్షలో 50 మార్కులు, ఎస్సీ/ ఎస్టీ/ ఈఎస్ఎం/ ఓబీసీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 40 శాతం కనీసార్హత మార్కులు పొందాలి.

గమనించాల్సినవి

- దరఖాస్తును నింపే సమయంలోనే పరీక్ష కేంద్రాలను ఎంపికచేసుకోవాలి. ఆ తర్వాత దీంట్లో ఎలాంటి మార్పులకూ అవకాశం ఉండదు.
- ఒకరు ఒక దరఖాస్తును మాత్రమే పంపాలి.
- సబ్జెక్టు సంబంధిత అంశాల నుంచే 70 ప్రశ్నలు వస్తాయి. పాఠ్యాంశాల్లోని ముఖ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలి. సబ్జెక్టుల మీద గట్టి పట్టు సాధించాలి.
- సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్, రీజనింగ్, వెర్బల్-మెంటల్ ఎబిలిటీ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌కు సంబంధించిన ప్రశ్నలకు వివిధ పోటీ పరీక్షల పాత ప్రశ్నపత్రాలను సాధన చేయాలి.
- ఏయే అంశాల్లో వెనకబడి ఉన్నారో తెలుసుకోవాలి. వాటికి ఎక్కువ సమయాన్ని కేటాయించి నైపుణ్యాన్ని పెంచుకోవాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 05.02.2024
వెబ్‌సైట్: www.nclcil.in

చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పుర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512
edc@eenadu.in

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

నాల్కోలో స్పెషలిస్ట్‌లు

భువనేశ్వర్‌లోని నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- 10 పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.
- స్పెషలిస్ట్/ ఈ02 గ్రేడ్: 04
- స్పెషలిస్ట్/ ఈ03 గ్రేడ్: 06

విభాగాలు: ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, రేడియాలజీ, మెడిసిన్, ఆప్తల్మాలజీ.
అర్హతలు: సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్, ఎండీ/ఎంఎస్, డిప్లొమాతోపాటు పని అనుభవం.
వయసు: ఈ03 పోస్టులకు 38 ఏళ్లు; ఈ02 పోస్టులకు 35 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ తనిఖీ, వైద్య పరీక్ష ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 16-01-2024.
వెబ్‌సైట్: https://nalcoindia.com/

సీబీఆర్ఐలో టెక్నికల్ అసిస్టెంట్‌లు

రూర్కిలోని సీఎస్ఐఆర్- సెంట్రల్ బిల్డింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్- డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 24 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిప్లొమా (సివిల్/ అర్కిటెక్చర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్ ఇంజినీరింగ్), బీఎస్సీ (ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ జియాలజీ) చదివి ఉండాలి.
వయసు: 28 సంవత్సరాలు మించకూడదు.
దరఖాస్తు ఫీజు: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ మహిళలు/ ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 07-02-2024.
పోస్టు ద్వారా దరఖాస్తు ఫారాలు స్వీకరించడానికి చివరి తేదీ: 20.02.2024.
వెబ్‌సైట్: https://cbri.res.in/notifications/recruitments/

శాఖా ఇంటర్న్‌షిప్‌లు

గుంటూరు, హైదరాబాద్‌లలో..

ఫీల్డ్ సర్వేయింగ్

సంస్థ: సోషియోలేడర్
స్టైపెండ్: నెలకు రూ.3,000-7,000
దరఖాస్తు గడువు: జనవరి 19
అర్హతలు: సర్వే అండ్ ఇంటర్వ్యూ కండక్ట్, ఎస్‌పీఓసీ కోఆర్డినేషన్, డీటెయిల్డ్ ఇన్‌ఫర్మేషన్ కలెక్షన్, కాన్ఫిడెన్షియల్ డేటా హ్యాండ్లింగ్, రిసెర్చ్ కొలాబరేషన్ అండ్ అప్‌డేట్స్, స్టడీ కంట్రిబ్యూషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/5b1b6c

హైదరాబాద్, విజయవాడల్లో..

మార్కెట్ రిసెర్చ్

సంస్థ: క్యాంపర్‌వ్యాన్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.7,500-15,000
దరఖాస్తు గడువు: జనవరి 16
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, గూగుల్ అనలిటిక్స్, మార్కెట్ అనాలిసిస్, మార్కెటింగ్, ఎంఎస్-ఆఫీస్, రిపోర్ట్ రైటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b86188

విజయవాడ, విజయవాడ (రూరల్)లలో

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: పింక్‌మూన్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 17
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/70a83b